


సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229




సంపుటి : 01 సంచిక : 05 ఎడిటర్ : పాలగోని రాజేష్ సోమవారం, జనవరి 27, 2025 , పేజీలు - 8 వెల 4/-



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

● చంద్రవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి

/హైదరాబాద్,జనవరి 26: ప్రజా పాలనలో భాగంగా రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళు,, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు నూతన సంక్షేమ కార్యక్రమాలను కొడంగల్ శాసనసభ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు రాష్ట్రానికి అంకితం చేశారు.నారాయణపేట జిల్లా కోస్గీ మండలం చంద్రవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సంక్షేమ పథకాలను పలువురు ఎంపికైన లబ్దిదారులకు పత్రాలను అందించడం ద్వారా ముఖ్యమంత్రి ఈ సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించారుఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాటను తాము నిలబెట్టుకున్నామని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని రీతిలో ఉద్యోగాలు ఇచ్చామని, అదే విధంగా కొత్త పథకాలు అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ పథకం మొదలెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. జనవరి 26 న బ్యాంకులకు సెలవు రోజు అయినందున అర్ధరాత్రి తర్వాత రైతు భరోసా కింద రైతు ఖాతాల్లో ప్రతి ఎకరాకు 6 వేల చొప్పున డబ్బు జమవుతుందని చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన చివరి లబ్దిదారుడి వరకు సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. ప్రజా పాలన అంటే అధికార యంత్రాంగం ప్రజల దగ్గరకు

వివరాలు 2లో

## ఈ వేడుక మన రాజ్యాంగ విలువలను కాపాడుతుంది: ప్రధాని మోదీ



/న్యూఢిల్లీ,జనవరి 26: దేశ ప్రజలందరికీ ప్రధాని మోదీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు మనం మన అద్భుతమైన గణతంత్ర వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా మన అభివృద్ధి ప్రయాణం ప్రజాస్వామ్యం, గౌరవంతోపాటు ఐక్యతగా దేశ అభివృద్ధి ప్రయాణం సాగేలా మార్గాన్ని రూపొందించిన మహనీయులందరికీ నివాళులర్పిస్తున్నా. ఈ వేడుక మన రాజ్యాంగ విలువలను కాపాడుతుందని, బలమైన, సంపన్నమైన దేశాన్ని నిర్మించే దిశగా మన ప్రయత్నాలను బలోపేతం చేస్తుందని ఆశిస్తున్నా అంటూ ఎక్స్ వేదిగా పోస్ట్ చేశారు.76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నాయకత్వంలో న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో రిపబ్లిక్ డే కార్యక్రమం ప్రారంభమైంది.

## మండలానికి ఒక గ్రామంలోనే ఓట్లడిగారా?

●భట్టి విక్రమార్కపై కేటీఆర్ ఫైర్



/హైదరాబాద్,జనవరి 26: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేషన్ కార్డు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు పథకాలను మండలానికి ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని నాలుగు పథకాలను అమలు చేస్తామని భట్టి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలానికి ఒక గ్రామంలోనే మీ కాంగ్రెస్ మ్యానిఫెస్టో పంచారా అని నిలదీశారు.మండలానికి ఒక గ్రామంలోనే మీ గ్యారెంటీ కార్డులు ఇచ్చారా ? మండలానికి ఒక గ్రామంలోనే మీ ఎన్నికల ప్రచారం చేశారా ? మండలానికి ఒక గ్రామంలోనే ప్రజలను ఓట్లేయమని అడిగారా ? మండలానికి ఒక గ్రామంలోనే ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చారా అని భట్టి విక్రమార్కను కేటీఆర్ ప్రశ్నించారు. నాడు "అందరికీ అన్నీ.." అని.. నేడు "కొందరికే కొన్ని.." పేరిట మభ్యపెడితే నాలుగు కోట్ల తెలంగాణ మీ నయవంచనను క్షమించదని హెచ్చరించారు. ఎన్నికలప్పుడు.. రాష్ట్రంలోని ప్రతి మండలం.. ప్రతి గ్రామంలోని.. ప్రతి ఇంటా.. అబద్ధపు హామీలను ఊదరగొట్టి.. "వన్ ఇయర్" తరువాత "వన్ విలేజ్" అనడం ప్రజలకు వెన్నుపోటు పొడవడమే అని మండిపడ్డారు.



## గవర్నర్ చేతుల మీదుగా 13 మంది అధికారులకు ప్రభుత్వ అవార్డుల ప్రధానం

/హైదరాబాద్,జనవరి 26: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనతో పాటు పలు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన 13 మంది అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రత్యేక పురస్కారాలను అందజేశారు. నేడు పరేడు గ్రౌండ్ లో జరిగిన రిపబ్లిక్ వేడుకల లో ఈ అవార్డు లు ప్రధానం చేసారు.1. విక్రమ్ సింగ్- అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్, 2. ముషారఫ్ ఫరూఖీ-చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్,3. అనురాగ్ జయంతి-జోనల్

వివరాలు 2లో

## 100వ ప్రయోగానికి ఇస్రో సిద్ధం..!

●ప్రయోగ వేదికపైకి జీఎస్ఎల్వీ 15ఎఫ్ రాకెట్..!



శ్రీహరికోట,జనవరి 26: ఈ విషయాన్ని సోషల్ మీడియా 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొంది. ప్రయోగం సందర్భంగా కౌంట్‌డౌన్‌లో మూడురోజుల కంటే తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని ఇస్రో పేర్కొంది. జీఎస్ఎల్వీ-ఎఫ్ 15 రాకెట్ ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని భూస్థిర లక్ష్యలో ప్రేవశపెడుతుందని పేర్కొంది. షార్‌లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ప్రయోగం చేపట్టనున్నట్లు తెలిపింది. ఈ ఉపగ్రహం సెకండ్ జెనరేషన్ శాటిలైట్ కాగా.. ఎన్వీఎస్-01 ఉపగ్రహాన్ని 29 మే 2023న ఇస్రో నింగిలోకి పంపింది. ఇది ఎన్వీఎస్-02 ఉపగ్రహం ఎన్వీఎస్ సిరీస్‌లో రెండో ఉపగ్రహం. ఎల్1, ఎల్5, ఎస్ బ్యాండ్‌లలో నావిగేషన్ పేలోడ్లను.. అలాగే తొలితరం ఉపగ్రహం ఎన్వీఎస్-01లో ఉన్నట్లుగానే సీబ్యాండ్‌లో రేజింగ్ పేలోడ్స్ ఉంటా యి. నావిక్ అనేది భారతదేశ స్వతంత్ర ప్రాం తీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో మైలు రాయికి చేరుకునేందుకు సిద్ధమైంది. జనవరి 29న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి వందో ప్రయోగం చేపట్ట నున్నది. జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్‌ను నింగిలోకి పంపనున్నది. ఈ రాకెట్ ద్వారా ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని భారత్ స్పేస్‌లోకి పంపనున్నది. అయితే, జీఎస్ఎల్వీ-15 రాకెట్‌తో ఎన్వీఎస్ ఉపగ్రహం అనుసంధాన ప్రక్రియ పూర్తయ్యిందని ఇస్రో ఆదివారం పేర్కొంది.



## రాష్ట్రాల హక్కులను హరించే అధికారం కేంద్రానికి లేదు : ఎమ్మెల్సీ కవిత

/హైదరాబాద్,జనవరి 26: నిన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయమని అన్నారు. ఇది రాష్ట్రాల హక్కులను హరించడమేనని ఎమ్మెల్సీ కవితఅన్నారు. ఆదివారం తెలంగాణ సారస్వత పరిషత్‌లో భారత రాజ్యాంగం పై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం పనితీరు ఉందన్నారు. కింది స్థాయిలో పథకాలు అమలు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలు. కానీ, బాధ్యతాయుతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉండి మీకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వము అని మాట్లాడుతున్నారు.రాజ్యాంగంలో ఉన్న ఫెడరల్ స్ఫూర్తి ఏమైనట్లు అని సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాష్ట్రాల హక్కులను హరించే అధికారం వాటికి లేదని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నాడు.

వివరాలు 2లో

## 'ఇందిరమ్మ'ను హేళన చేస్తే చూస్తూ ఊర్కోం: పొన్నం





/హైదరాబాద్,జనవరి 26: స్వర్గీయ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీపై అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకునేది లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం గాంధీభవన్‌లో జాతీయ పతాకా విష్కరణ అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ గృహనిర్మాణాలకు సంబంధించి కేంద్రం నిధుల మంజూరు విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదు. ఇందిరమ్మ పేరు పెడితే డబ్బులు ఇవ్వరా.. ఎలా ఇవ్వరో మేము చూస్తామని ఆయన అన్నారు. ఇందిరమ్మపై అవహేళనగా మాట్లాడితే ఊరుకునేది లేదు, ఇందిరాగాంధీని నాడు అటల్ బీహారీ వాజ్‌పేయి కాళీమాతతో పోల్చిన విషయాన్ని మరువరాదన్నారు. గత పది నెలల కాలంలో జీఎస్టీ రూపంలో రూ.37 వేల కోట్లు కేంద్రం వసూలు చేసింది, కేంద్రం తెలంగాణకు ఇచ్చింది ఎంత అని ఆయన ప్రశ్నించారు. దీన్ దయాల్ అంత్యోదయ, దీన్ దయాల్ గృహ జ్యోతి వంటి పేర్లు పథకాలకు ఎందుకు పెట్టారు, వాళ్లు ఏమైనా దేశం కోసం ప్రాణత్యాగం చేసారా అని మంత్రి పొన్నం నిలదీశారు.

వివరాలు 2లో

## మామునూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- ఏడుగురు మృతి



/మామునూరు,జనవరి 26: వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరి గింది. ఆదివారం మామునూరు వద్ద భారత్ పెట్రోల్ పంప్ సమీపం రైలు పట్టాల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి ఆటోను ఢీ కొట్టి ంది. ఈ ప్రమాదంలో రైలు పట్టాలు ఆటోపై పడ్డాయి. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని రైలు పట్టాల కింద ఇరుక్కున్న

వివరాలు 2లో

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం: రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి ప్రజల చేత, ప్రజా సమస్యలను పరిష్కరించి, ప్రజల చేత విజ్ఞప్తులు తీసుకొని పరిష్కరించాలి. అందుకే అధికారులను గ్రామాలకు పంపించాం. ఈరోజు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, పేదల ఇండ్లకు ఉచిత కరెంట్, వ్యవసాయనికి ఉచిత కరెంట్, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ, రైతు రుణమాఫీ, ఏ కార్యక్రమమైనా అధికారులు ప్రజల దగ్గరకు వచ్చి అడుగుతున్నారు.అధికారులు వచ్చిందే మీ సమస్యలు తెలుసుకోవడానికి. కానీ కొందరు కావాలని గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులకు పూర్తి వివరాలు ఇవ్వండి. వాటన్నింటినీ క్రోడీకరించి సంక్షేమ పథకాలు అమలు చేసే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుంది.మార్చి 31 లోపు తెలంగాణలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ప్రతి సెగ్మెంట్ లో 3,500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4,50,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం. ఇందుకు ప్రభుత్వం 22,500 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది.రుణమాఫీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, రూ. 500 లకే సిలిండర్, పేదవాడి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు సరిపోవు. పేదవారిని ఇంకా ఆదుకోవాలన్న ఆలోచనతోనే కొత్త సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టాం.ఏటా 20 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా కింద ఎకరాకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించాం. భూమి లేని దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీనవర్గాలను ఆదుకోవడానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం కింద ఏటా 12 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించాం. ఈ పథకం కింద దాదాపు 10 లక్షల కుటుంబాలకు మేలు జరుగుతుంది.గత పదేండ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదు. అధికారులెవరూ గ్రామాల్లోకి వచ్చిన దాఖలాలు లేవు. ప్రజా పాలనలో అధికారులను గ్రామాలకు పంపించి గ్రామసభలు పెట్టి వివరాలు సేకరించమన్నాం. ప్రతి ఆరు నెలలకు క్రమం తప్పకుండా అధికారులను గ్రామాలకు పంపిస్తున్నాం. కొత్త సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఏకశిలా జూనియర్ కళాశాలల
# స్పార్క్లింగ్ సెలబ్రేషన్స్

**• దేశం బలం దాని ఆయుధాలలో కాదు..యువత జ్ఞానంలో ఉంది • బి. తిరుపతి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మామునూరు • విద్యే విత్తనం, విద్యార్థి దేశ భవిష్యత్తును పండించే తోటమాలి • కాసర్ల శ్యామ్ సినీ గేయ రచయిత • యువతే మన భవిష్యత్తుకు ఆశాకిరణం • చైర్మన్ ఏకశిల విద్యాసంస్థలు డా.తిరుపతి రెడ్డి**











రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ),జనవరి26: ఏకశిలా జూనియర్ కళాశాలల వారు సంయుక్తంగా నిర్వహించిన స్పార్క్లింగ్ సెలబ్రేషన్స్ అంగరంగ వైభవంగా, విజయవంతంగా ఏకశిల ఈ -టెక్నో స్కూల్, పున్నేలు, ఐనవోలు నందు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి.తిరుపతి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మామునూరు,కాసర్ల శ్యామ్, సినీ గేయ రచయిత,గాయకుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతి రెడ్డి అధ్యక్షత వహించారు.అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మామునూరు,బి. తిరుపతి మాట్లాడుతూ...మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి ఎన్నో ఆశలతో,ఆశయాలతో మిమ్ములని ఉన్నతస్థాయిలో ఉండాలని అనుకుంటారని వారి ఆశలను ఆశయాలను వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రావాలని తెలిపారు.స్వామి వివేకానంద చెప్పినట్లు బాహ్య సౌదర్యం కొనంటే అంత: సౌదర్యం గొప్పదని కావున విలువలతో కూడిన క్రమశిక్షణ జీవితం అవలంబించాలని కోరారు. కాలం విలువ గుర్తించిన వారే విజయ సోపానాలు పొందుతారని, ఎవరి సమయం వారికి మంచి మంచి అవకాశాలు ఇస్తుంది కానీ, దానిని సద్వినియోగం చేసుకున్న వారే విజేతలుగా నిలుస్తారన్నారు. మనం చేసే కృషిని బట్టే ఫలితాలు ఉంటాయని, కాలంతో యుద్ధం ,కష్టంతో సావాసం చేస్తేనే విజయం నీవశమవుతుందని తెలిపారు.సినీ గేయ రచయిత, గాయకుడు ,కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ...ఈరోజు మన జీవితం ఎక్కడ మొదలైంది అనేది ముఖ్యం కాదని, మనం ఎంత ఉన్నత స్థాయిలో నిలిచామనేది అనేది ముఖ్యమని, అందరి జీవితాలు ఒకేలా మొదలైతాయని కానీ ఎవరైతే కృషి, పట్టుదల తో ముందుకు వెళ్తారో వారే విజేతలు అవుతారని తెలిపారు. సోమరిగా బతకడం సులభమే కానీ, ఏ రోజైతే తనకు తాను మారుతానని నిర్ణయం తీసుకున్న సమయం కష్టంగానే ఉండవచ్చు కానీ అది మిమ్మల్ని ఉన్నతస్థాయిలో ఉంచుతుందని తెలిపారు.ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు వారి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని, ఉపాధ్యాయుల సమిష్టి కృషిని, యాజమాన్య ఆశయాలను దృష్టిలో ఉంచుకొని మనసు నియంత్రతో కష్టపడి కాక ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించడమే మాకు ఇచ్చే గొప్ప గురుదక్షిణ అన్నారు. అదేవిధంగా ఏకశిలా విద్యార్థులు అనేక పోటీ పరీక్షల్లో సాధించిన విజయాలు ఏకశిలా కీర్తి ప్రతిష్టలను జాతీయస్థాయిలో విజయ డంకా మోగించాయనిడంలో అతిశయోక్తి లేదని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం పూర్తి ఫీజు మినహాయింపు ఉంటుందని, అంతేకాక ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, ఐఐటి నీట్ పోటీ పరీక్షల్లో అర్హులైన విద్యార్థులకు నగదు పారితోషికం ప్రకటించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు బేతి కొండల్ రెడ్డి, ముచ్చ జితేందర్ రెడ్డి,కళాశాలల ప్రిన్సిపల్స్ ఇ. తిరుపతి రెడ్డి,జి.సుధాకర్ రెడ్డి,ఎస్ రాజిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కురుమూర్తి గుడిలో ప్రమాణం చేసేందుకు రెడీనా.. సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాలు



/హైదరాబాద్,జనవరి 26:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడేవి అన్నీ అబద్ధాలే అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. మహబూబ్ నగర్ పెండింగ్ ప్రాజెక్టులను బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని అన్నారు. తడిబట్టలతో పాలమూరు కురుమూర్తి గుడికి పోదామని.. ఎవరు పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారో ప్రమాణం చేద్దామా అని సవాలు విసిరారు. కురుమూర్తి గుడికి వస్తావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గం అభినందన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది ఎవరని ప్రశ్నించారు. రెండు దశాబ్దాల పాటు నువ్వు ఉన్న తెలుగుదేశం పార్టీ, నువ్వు ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీనే కదా పాలమూరు ప్రాజెక్టులను మోసం చేసిందని నిలదీశారు. పదేండ్లు తెలుగుదేశం పార్టీ, పదేండ్లు కాంగ్రెస్ పార్టీ మొత్తంగా 20 ఏండ్ల పాటు కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టారని తెలిపారు. ఆ 20 ఏండ్లలో 26 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లిచ్చారని పేర్కొన్నారు. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక.. నీళ్ల మంత్రిగా బాధ్యతలు చేపట్టాక.. మహబూబ్ నగర్ జిల్లాలో ప్రాజెక్టుల దగ్గరే పడుకొని రాత్రింబవళ్లు కష్టపడి 6 లక్షలకు పైగా ఎకరాలకు నీళ్లిచ్చామని చెప్పారు. ముఖ్యమంత్రిగా ఉండి అబద్దాలు చెప్తే నిజమవుతాయా అని మండిపడ్డారు.ఎన్నికల్లో ఎన్నో మాటలు చెప్పారని హరీశ్‌రావు గుర్తుచేశారు.

## పదేళ్లలో బిఆర్ఎస్సోళ్లు ఒక్క రేషన్ కార్డు ఇయ్యలే: మహేష్ కుమార్ గౌడ్



/హైదరాబాద్,జనవరి 26: తెలంగాణ తొలి పదేండ్ల కాలంలో పాలకులు అర్హులైన పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు, ఒక్క ఇళ్లు కట్టించలేదని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియంతపాలన చేసిన బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనతీరును జీర్ణించుకోలేకపోతుందని విమర్శించారు.బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి మనువాద సిద్ధాంతాన్ని అమలుచేసేందుకు కేంద్రంలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో కాషాయ ఎజెండాను అమలుచేసే ప్రయత్నంలో దేశ ప్రజలందరూ చూస్తుండగా పార్లమెంటులోనే కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలుచేసి అవమానించారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిలోనే రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఈ రోజు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ భరోసా కింద రూ.12 వేలు, రైతు భరోసా కార్యక్రమాలు అమలు చేస్తున్న విషయాన్ని పిసీసీ అధ్యక్షుడు గుర్తుచేశారు. రాజ్యాంగ బద్ధంగా పాలన చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నామని, హైదరాబాద్ మెట్రో విస్తరణ ఒక పెద్ద ముందడుగు, కాంగ్రెస్ పార్టీ ప్రజల ఎల్లప్పుడూ పక్షాన ఉంటుందని తెలిపారు.

## గవర్నర్ చేతుల మీదుగా 13 మంది అధికారులకు ప్రభుత్వ అవార్డుల ప్రధానం

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్, జీహెచ్ఎంసీ, 4. ఎస్.హరీశ్-స్పెషల్ కమిషనర్ అండ్ ఎక్స్ అఫిషియో స్పెషల్ సెక్రెటరీ, జీఏ 5. ఈవీ నరసిం హారెడ్డి- కమిషనర్- పాఠశాల విద్యా డైరెక్టర్6. అనుదీప్ దురిశెట్టి- హైదరాబాద్ కలెక్టర్7. కర్నాటి వరుణ్ రెడ్డి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, 8. కె.విద్యా సాగర్ - ఓఎస్డీ చీఫ్ సెక్రటరీ, 9. జి. రాజేశ్వర్ రెడ్డి -ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్, 10. మామిడి హరికృష్ణ- సంస్కృతి డైరెక్టర్, 11. నరసింగ రావు- ఆర్ అండ్ బీ సూపరింటెండెంట్ ఇంజినీర్, 12. కె.మనోహర్ బాబు- ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, 13. వి.సర్వేశ్ కుమార్ - సీఎస్ ఆఫీస్ సీనియర్ కన్సల్టెంట్

## 'ఇందిరమ్మ'ను హేళన చేస్తే చూస్తూ ఊర్కోం: పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కేంద్రం నుంచి అదనంగా నిధులు ఎందుకు తీసుకురారు ? అని ప్రశ్నించారు. **కేటీఆర్‌కు కౌంటర్...** కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ వాళ్లకు జీర్ణం కావడంలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పరోక్షంగా మాజీ మంత్రి కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చారు. అసహనానికి కేటీఆర్ పరాకాష్ట, పథకాలకు ధరఖాస్తులు ఎందుకు అని అంటున్న కేటీఆర్ ఏ గ్రామానికి పోదామో నువ్వే డిసైడ్ చెయ్యి ఏఒక్క లబ్ధిదారుడికైనా అన్యాయం జరిగితే అప్పుడు అడుగు అని సూచించారు. పదేళ్ల బీఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం తర్వాత కూడా సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో కొనసాగిస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు.

## రాష్ట్రాల హక్కులను హరించే అధికారం కేంద్రానికి లేదు : ఎమ్మెల్సీ కవిత

(మొదటి పేజీ తరువాయి)

దేశమంతా తిరుగుతూ రాజ్యాంగాన్ని కాపాడాలి అని అంటున్నారు. నేను ఆయనను తెలంగాణకు స్వాగతిస్తున్నా.. మీరు రాష్ట్రంలో అధికారంలో ఉన్నారు. మీరు చెబుతున్న రాజ్యా ంగాన్ని ముందు తెలంగాణలో కాపాడాలని హితవు పలికారు .కొన్ని నెలల క్రితం ఆసిఫాబాద్‌లో మతకల్లోలాలు జరిగి వంద లాది మంది నిరాశ్రులయ్యారు. వాళ్ల గురించి ఒక్క నాయకుడు కూడా మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్‌లో నెలల తరబడి ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ఇప్పటి కీ ప్రభుత్వం నుంచి వాళ్లకు ఎలాంటి ఆర్థిక సహాయం గానీ నష్టపరిహారం కానీ అందలేదన్నారు. ప్రభుత్వ పెద్దలు కనీసం వాళ్లను పరామర్శించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కనీసం అటు వైపు చూడలేదన్నారు. రాజ్యాంగ విలువలని తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి సందర్భంలో విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహించడాన్ని కవిత అభినందించారు.

## మామునూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

నలుగురు వ్యక్తులు బయటకు తీసి చికిత్స కోసం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఈఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. లారీ ఖమ్మం నుంచి వరంగల్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డుపై పడ్డ రైలు పట్టాలను జేసీబీ సాయంతో తప్పించారు.ఈ ప్రమాదంతో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై రోడ్డుకిరువైపులా కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## పద్మ అవార్డుల విషయంలో కేంద్రం వివక్ష: సీఎం రేవంత్ అసంతృప్తి

హైదరాబాద్, జనవరి 26: పద్మ అవార్డుల అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు.. అవార్డుల విషయంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. పద్మ పురస్కారాల విషయంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని విమర్శించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాయాలని సీఎం యోచిస్తున్నారు.గద్దర్ (పద్మవిభూషణ్), చుక్కా రామయ్య (పద్మ భూషణ్), అందేశ్రీ (పద్మ భూషణ్), గోరేటి వెంకన్న (పద్మశ్రీ), జయధీర్ తిరుమలరావు (పద్మశ్రీ) వంటి ప్రముఖులకు పద్మ పురస్కారాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినా కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అని అన్నారు.వివిధ రంగాలలో వారు గణనీయమైన కృషి చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఈ వ్యక్తులను గుర్తించలేదని.. 4 కోట్లకు పైగా జనాభా ఉన్న తెలంగాణకు ప్రకటించిన 139 అవార్డుల్లో కనీసం 5 అవార్డులు కూడా ఇవ్వలేదని అన్నారు.

# శౌర్యచక్ర అవార్డు గ్రహీత కుక్కుడుపు శ్రీనివాస్

గ్రామస్తుల అభినందనలు



**సూర్య న్యూస్,హైదరాబాద్ ప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పరేడ్ గ్రౌండ్ లో గవర్నర్ చేతుల మీదుగా కేంద్ర హెూం మంత్రి పతకాలను అందుకున్న పోలీసు సిబ్బందిని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అభినందించారు. నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామానికి చెందిన కుక్కుడుపు శ్రీనివాస్ శౌర్యచక్ర అవార్డు ను అందుకున్నారు. శ్రీనివాస్ సాధించిన ఈ ఘనత తమ గ్రామం పేరును నిలబెట్టిందని గ్రామస్థులు ఆయనను అభినందించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**తుర్కయంజాల్,జనవరి 26 (సూర్య న్యూస్) :** 76వగణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం తుర్కయంజాల్ మున్సిపల్ లో ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయంలోచైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ , రాజ్యాంగంను రచించిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవడం నైతిక భాద్యత అన్నారు.పుర స్వచ్చతకు పాటు పడుతున్న పలువురు పారిశుద్ధ్య సిబ్బందికి, వారి సేవలను గుర్తిస్తూ, సన్మానం చేశారు.కౌన్సిలర్లు బొక్క రవీందర్ రెడ్డి, నారని కవిత శేఖర్ గౌడ్,మేతరీ అనురాధ దర్శన్,డి. ఈ బిక్షపతి, ఆర్.వో శ్రీనివాస్, ఏ. ఈ. చంద్రశేఖర్ రెడ్డి, శానిటరీ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, టి. పి. సి. సి కార్యదర్శి కొత్త కుర్మ శివ కుమార్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విరాట్ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి 26** 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఇబ్రహీంపట్నంలోని శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ప్రస్తుత సంఘం అద్యక్షుడు కాసోజు శ్రీనివాస్ చారి జెండా ఆవిష్కరించడం జరిగింది. డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు తెలుసుకొని ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రజల్లో జాతీయత భావం పెంపొందించుకోవాలని, అక్షరాస్యతతోనే దేశ అభివృద్ధి జరుగుతుందని శ్రీనివాస్ చారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మదుపోజు మహేష్ చారి,ప్రధాన కార్యదర్శి రాచకొండ సుధాకర్ చారి,కార్యదర్శి సల్వోజు నాగరాజ్ చారి, కోశాధికారి-1 తుంకోజు బాల బ్రహ్మాచారి, కోశాధికారి-2 గౌరవ మాజీ అధ్యక్షులు కాసోజు కోట చారి, కొల్లోజు వెంకటాచారి,గన్నోజు శ్రీనివాస్ చారి,గౌరవాధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, సీలోజు రామాచారి,రాచకొండ కృష్ణమాచారి,విశ్వకర్మ ఐక్య సంఘం మండల అధ్యక్షులు కాసోజు వీరాచారి, విశ్వకర్మ సంఘం సభ్యులందరు పాల్గొన్నారు.

# విద్యాదాయిని పాఠశాలలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చండూర్ జనవరి 26 (సూర్య టుడే):**గట్టుప్పల్ మండల కేంద్రములో కాలురాం ఘుర్కా విద్యాదాయిని విద్యాలయం పాఠశాల లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్ధిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన యరగండ్లపల్లి

# వాలిబాల్ టోర్నమెంట్ సీజన్ -1

- యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి..
- క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయం ఖాయం
- విద్యా, క్రీడా రంగాల్లో యువతను ప్రోత్సహించడమే తన లక్ష్యం
- యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్







**మర్రిగూడ, సూర్య న్యూస్ :**యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పకుండా దరిచేరుతుందని యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. మండలంలోని యరగండ్లపల్లిలో శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో 2 రోజుల నుంచి వైపీఎల్ వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఆదివారం సాయంత్రం ఫైనల్ మ్యాచ్ ముగియడంతో సంతోష్ యాదవ్ విజేతలకు నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. ప్రథమ బహుమతి మాచర్ల హనుమంతు టీమ్ కు రూ.15,000 వేలు,ద్వితీయ బహుమతి కందుకూరు అంజి టీమ్ కు రూ. 10,000 వేలు,తృతీయ బహుమతి వనపర్తి నర్సింహ్మా టీమ్ కు రూ. 5,000 వేలు నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ యువతను విద్య, క్రీడా రంగాల్లో ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నానని గ్రామంలోని యువతీ యువకులు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా యువతకు కావలసిన మెటీరియల్ ను అందిస్తానని హామీ ఇచ్చారు.రాజకీయంగా, ఉద్యోగాలపరంగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

# ఘనంగా కాకతీయ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు











**తుర్కయంజాల్, సూర్య న్యూస్ :**76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపల్ పరిధి కమ్మగూడ లోని కాకతీయ పాఠశాలలో గణత ంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాల డైరెక్టర్ బి.పావని జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ ఆమెమాట్లాడుతూ విద్యార్థులకు 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయో ధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీ భావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అం కితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నా మని వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు చేసిన పలు కార్యక్ర మాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సి పాల్ ప్రవీణ్‌రెడ్డి,ఉపాధ్యాయులు విద్యార్థివిద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భావిభారత పౌరులుగా ఎదగాలి

.... యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్
.... యరగండ్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, షూస్ అందజేత
.... సంతోష్ యాదవ్ ను సన్మానించిన ఉపాధ్యాయులు



**మర్రిగూడ, సూర్య న్యూస్ :**విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకొని భావిభారత పౌరులుగా ఎదగాలని యువజన నాయకుడు సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం యరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న 60 మంది విద్యార్థులకురూ..60 వేల విలువచేసే సొంత నిధులతో స్పోర్ట్స్ డ్రెస (టీ షర్ట్స్, ప్యాంట్స్), షూస్ అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ పేదరికం చదువుకు భారం కాదని వాటన్నింటిని అధిగమించి శ్రద్ధతో చదువుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులే ఉన్నత శిఖరాల్లో ఉన్నారని గుర్తు చేశారు. ఇష్టంతో కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. చదువులో రాణించే విద్యార్థులకు తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని అన్నారు.భవిష్యత్తులో యరగండ్లపల్లి హై స్కూల్ ను రెసిడెన్షియల్ పాఠశాలగా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం సంతోష్ యాదవ్ ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పదవి విరమణ పొందిన్న కౌన్సిలర్ కు ఘనంగా సన్మానం





**చండూర్ జనవరి 26 (సూర్య టుడే):** చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ, 5వ వార్డ్ కౌన్సిలర్స్ అన్నెపర్తి శేఖర్, అనంత మంగమ్మ గిరిధర్ లను ఘనంగా సన్మానించారు. గడిచిన గత ఐదేళ్లుగా ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని, ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం సేవలందించి మున్సిపల్ కౌన్సిలర్ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. భవిష్యత్తులో కూడా మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఇరిగి మల్లేష్, ఇడికూడ నరెందర్, ఇరిగి శంకర్, చింతకుంట్ల దత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**చండూర్ జనవరి 26 (సూర్య టుడే):** చండూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... ముందుగా అందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1929 జనవరి 26 తేదీన లాహోర్ లో జరిగిన భారతియ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో నేహ్రు సారథ్యంలో రావి నది ఒడ్డున త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణానికి రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజుల సమయం పట్టింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కె మహబూబ్ అలీ, ఇన్చార్జి స్వప్న, అకౌంటెంట్ సరిత, వైస్ ప్రిన్సిపాల్ మిల్కీ రాజు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ చేతుల మీదుగా ఎస్సైకి ప్రశంస పత్రం అందజేత



**కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ జనవరి 26.** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నటువంటి ముత్యాల రామ్మూర్తి ఎస్సై కి మరియు హేము నాయక్ కానిస్టేబులు వీరికి నల్గొండ జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ గారి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది ప్రజాప్రతినిధులు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# కామ్రేడ్ కందుకూరి శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి

### ఆయన మృతి పట్ల సిపిఎం నాయకులు సంతాపం



**యాచారం సూర్య న్యూస్ (జనవరి 26):.** మండల పరిధిలో నల్లవెల్లి గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు కామ్రేడ్ కందుకూరి శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం ఆయన భౌతికాయానికి ఎర్రజండ కప్పి, పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సిపిఎం నాయకులు ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్,ఉడుతల జంగయ్య మాట్లాడుతూ... ఆయన చనిపోవడం సిపిఎం పార్టీకి తీరని లోటు అని గుర్తించారు. ప్రజా సమస్యల పైన, సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రజా ఉద్యమాలను నిర్వహించారు. పార్టీ ఆశయాల సాధన కోసం చివరి శ్వాస వరకు కృషి చేశాడని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని రెడ్ సెల్యూట్ కామ్రేడ్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కమిటీ సభ్యులు ఎమ్మె ఐలయ్య, ఎం చంద్రయ్య, పుల్లయ్య, గారల వెంకటేష్, అబ్బాస్, కిరణ్, వెంకటయ్య, మహేష్ పాల్గొన్నారు.

# అంబేద్కర్, స్వామి వివేకానంద విగ్రహాల ప్రారంభోత్సవాలు





**- వివేకానంద చౌరస్తాగా నామకరణం.**
**-వివేకానందుడిని ఆరాధించడం అభినందనీయం.**
**- అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**
**- మాసబ్ చెరువు, ఇబ్రహీంపట్నం పెద్ద చెరువును పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి.**



**తుర్కయంజాల్, సూర్య న్యూస్ :**అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే దేశంలో పేదలకు సంక్షేమ పథకాలకు అందుతున్నాయని, యూత్ ఐకాన్ వివేకానందుడిని ఆరాధించడం అభినందనీయమని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారంతుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ 22వ వార్డు సాగర్ మెయిన్‌రోడ్డుపై కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య ఆధ్వర్యంలో నెలకొల్పిన అంబేద్కర్, వివేకానంద విగ్రహాలను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి,రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిలు ఆవిష్కరించారు. ఆ ప్రాంగణానికి వివేకానంద చౌరస్తాగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం అన్ని రకాల హక్కులను కల్పించిన ఘనత అంబేద్కర్‌కు దక్కుతుందని, అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.యువత స్వామి వివేకానంద గారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే అన్నారు. స్వామి వివేకానంద మన దేశభక్తి గురించి మరియు దేశ సంస్కృతి గురించి అనేక ఇతర దేశాలలో మన దేశం గొప్పతనం గురించి ఎంతో చక్కగా వివరించారన్నారు.అలాగే రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఆరు గ్యారంటీలను ప్రారంభించినట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ తాము రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ మాసాబ్‌చెరువు కట్టపై మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మాసాబ్‌చెరువును, ఇబ్రహీంటపన్నం పెద్ద చెరువును పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. తుర్కయంజాల్, ఇబ్రహీంపట్నం రెండు చెరువుల్లో బోటింగ్ సదుపాయం కోసం త్వరలోనే టూరిజం డిపార్ట్‌మెంట్‌ను సంప్రదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, మల్‌రెడ్డి యాదిరెడ్డి, అభిషేక్‌రెడ్డి, కౌన్సిల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్‌కుమార్, కౌన్సిలర్లు బొక్క రవీందర్‌రెడ్డి, కల్యాణ్‌నాయక్, కంబాలపల్లి ధన్‌రాజ్, బండారి బాలరాజు, సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి దూదిమెట్ల వెంకటేష్ యాదవ్, 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వెంకట్ రావు, కుంట గోపాల్‌రెడ్డి, కొంతం వెంకటరెడ్డి (జానీ), ప్రేమ్‌కుమార్, బీజేపీ నేత బచ్చిగళ్ల రమేష్, సీపీఎం నాయకులు డి.కిషన్, కె.అరుణ్‌కుమార్, వెంకటేశ్ యాదవ్, వెంకట్రావు, మోహన్‌నాయక్, రాగ్యానాయక్, జైభీం యూత్ అధ్యక్షుడు రవి, నల్లవెల్లి వెంకటేశ్, వేముల శంకర్, నారిమల్ల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాల పంపిణీ భేష్

**- స్ఫూర్తి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**
**- ఇబ్రహీంపట్నం ఇన్స్పెక్టర్ మధు**

**ఇబ్రహీంపట్నం,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 26**
స్ఫూర్తి యూత్ చేపట్టిన జాతీయ పతాకాల పంపిణీ కార్యక్రమం ప్రజల్లో దేశభక్తిని పెంపొందించి కార్యక్రమమని ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా స్ఫూర్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈ మధు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మధు మాట్లాడుతూ.... జాతీయ పండుగ అయినటువంటి గణతంత్ర దినోత్సవం వేడుకలకు మన సమాజం సంఘంలోని ప్రతి పౌరుడు దేశభక్తి చాటుతూ జాతీయ జెండాను ధరించాలనే ఉద్దేశంతో 25 సంవత్సరాలుగా జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమం చేస్తున్న స్ఫూర్తి యూత్ సభ్యుల సేవలు అభినందనీయమని, ఇంకా పలు సమాజసేవ కార్యక్రమాలు చేపడుతున్న యూత్ సభ్యుల పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే 143 యూనియన్ నియోజవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ, టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ కౌన్సిలర్ భర్తకి జగన్ స్ఫూర్తి యూత్ ఇన్చార్జి సురమోని బాబు యూత్ నాయకులు డి. సాయిరాం, బుద్ధి దీపక్, శ్రీకాంత్, నరేష్ యాదవ్,శివ గౌడ్,భాస్కర్ రెడ్డి, జి,సాయిరాం గుప్తా, జి. వెంకటేష్,శంకర్ గౌడ్, మణిసాయి గౌడ్,క్రాంతి కుమార్,సోహెల్,శివ, సిహెచ్ భాస్కర్, జి మధుకర్, పవన్ జర్నలిస్టులు సోప్పరి యాదగిరి,పానుగంటి నరేందర్,కుమార్ నాయకులు బండి మహేష్, సూరంపల్లి నవీన్ సాగర్, ముత్యాల సంతోష్,లతీఫ్, రాజు సాగర్,యాదగిరి చారి పాల్గొన్నారు.



# వాడవాడలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**- ప్రపంచంలో భారత రాజ్యాంగం గొప్పది**
**- నవంబర్ 26 1949 రాజ్యాంగం ఆమోదం**
**- జనవరి 26 1950 అమలు**
**రాజ్యాంగం రాయడానికి 2 సం.11 నెలల,18 రోజులు**
**- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత**









**యాచారం సూర్య న్యూస్ (జనవరి 26):.** 1947 ఆగస్టు 15 స్వాతంత్ర వచ్చిన తర్వాత, భారతదేశాన్ని పరిపాలించుకోవడానికి రాజ్యాంగం ఉండాలని నిర్ణయించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించారు. 395 కథనాలు, 22 భాగాలు, 12 షెడ్యూల్ తో రాజ్యం గాని తయారు చేశారు. భారత రాజ్యాంగం న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, అత్యంత సుదీర్ఘమైన లిఖిత రాజ్యాంగం చర్చలు చేయడం ద్వారా , ప్రజాస్వామ్య, గణతంత్ర, సార్వభౌమాధికారం, సామ్యవాదం లౌకికవాదం అనే అంశాలతో లోతుగా అధ్యయనం చేసి 2 సంవత్సరాలు 11 నెలల 18 రోజులు పట్టింది. నవంబర్ 26న 1949లో ఆమోదం పొందింది. జనవరి 26న 1950 లో ఆమోదం పొందింది. 1950 జనవరి 26న భారత ప్రభుత్వం చట్టానికి, 1935 బదులు భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్చడాన్ని గణతంత్ర దినోత్సవం గా పరిగణించారు.
చింతపట్లలో మదర్ డైరీ ఆధ్వర్యంలో పొడుగు శ్రీను జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సత్యం, గోరిగే బీరప్ప, గడ్డమీది శ్రీను, భాష, మెకం అలవేలు, దూదిపాల సంధ్య, తదితరులు పాల్గొన్నారు. యాచారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, సూపరిడెంట్ శైలజ, ఏపీవో లింగయ్య, ఈసీ శివశంకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు రాజు, చారి తదితరులు పాల్గొన్నారు.
యాచారం తహసిల్దార్ పి అయ్యప్ప ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు ..బండి రామకృష్ణ, కప్పరి మురళి, సీనియర్ అసిస్టెంట్ గోపాల్, బాలాజీ, జంగయ్య, చారి తదితరులు పాల్గొన్నారు
యాచారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదయ్య, డైరెక్టర్లు కొండ మధుకర్ రెడ్డి, కొండపురం శ్రీశైలం, మక్కపల్లి స్వరూప, మద్దెల శశికళ, లక్ష్మయ్య, సీఈఓ నాగరాజు, క్యాషియర్ మహేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాములవారి లింగోటం గ్రామంలో ఘనతంత్ర వేడుకలలో నాంపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దామేర దేవేందర్



**(నాంపల్లి సూర్య టుడే న్యూస్) (జనవరి 26)**

: గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో త్రివర్ణ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశం యొక్క గొప్ప ప్రజాస్వామ్య విలువలకు సంబంధించిన వేడుక. మన రాజ్యాంగాన్ని రూపొందించినప్పటి నుంచి దానిని స్వీకరించే వరకు భారతదేశం ప్రతి పౌరుడి స్వరానికి నిజంగా విలువనిచ్చే గణతంత్ర రాజ్యంగా అవతరించింది. భారతదేశం విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు శాంతియుతంగా సహజీవనం చేసే అపారమైన వైవిధ్యభరితమైన భూమి. గణతంత్ర దినోత్సవం మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుంది. ప్రతి పౌరుడు సామరస్యంతో జీవించడానికి మన రాజ్యాంగం పునాది వేసింది. ఈ రోజు మనం ఈ చారిత్రాత్మక దినాన్ని జరుపుకుంటున్నప్పుడు.. ఈ వైవిధ్యాన్ని స్వీకరించి ఐక్యమైన, సంపన్నమైన భారతదేశం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూనె వెంకటయ్య గజ్జల రామస్వామి దుబ్బ చిన్న ముత్తయ్య బుషిపాక కిరణ్ దుబ్బ శ్రీను దుబ్బజంగయ్య దుబ్బ పరుశురాం తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అవార్డులు అందుకున్న జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు



**కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ జనవరి 26**

మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ మాదకద్రవ్యాల నిర్మూలనపై ఈ నెల 24న తేదీన జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ కార్యాలయం నందు జిల్లా స్థాయిలో ప్రభుత్వం ఉన్నంత పాఠశాల విద్యార్థులకు నిర్వహించినటువంటి ఉప న్యాస వ్యాసరచన పాటల పోటీలలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు బొడ్డుపల్లి స్పందన ఉపన్యాసంలో జిల్లా ప్రథమ స్థానంలో ప్రతిభా కనపరచగా వ్యాసరచనలో మహియా నిషాద్ పాటల పోటీలలో ఆర్ అలేఖ్య ఈ విద్యార్థులు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి ప్రతిభ కనబరిచిన ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరేడ్ గ్రౌండ్ వేడుకలలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , జిల్లా ఎస్పీ జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి చేతుల మీదుగా విద్యార్థులు ప్రశంసా పత్రాలు మెమోలు అందుకున్నారు ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేశ్వరరావు నాయక్ ఉపాధ్యాయులు పలువురు నాయకులు అధికారులు ప్రజలు విద్యార్థులను అభినందించారు

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో గా,ఉత్తమ పురస్కార ప్రశంసా పత్రం అందుకున్న ఎంపీడీవో బాలరాజ్ రెడ్డి



**కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ జనవరి 26:**

కొండమల్లేపల్లి మండలంలో ప్రజలకు అందించిన సేవలు గుర్తించి, అలాగే ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు ప్రతిష్టాత్మక సర్వేలలో ఉత్తమ ప్రతిభకనబరిచినందుకు గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ఉత్తమ ఎంపీడీవో గా పురస్కార ప్రశంస పత్రం అందుకున్న కొండమల్లేపల్లి మండల ఎంపీడీవో బాలరాజ్ రెడ్డి మండల ప్రజలు ,మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. ఉత్తమ ఎంపిడిఓ గా కలెక్టర్ చేతుల మీద అవార్డు అందుకున్న తరుణంలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారులి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారులి.అనంతరం ఎంపీడీవో బాలరాజ్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలకు అందిస్తున్న సేవల్ని, ప్రతిష్టాత్మక సర్వేలలో ప్రతిభ కనబరిచినందుకు గుర్తించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కార ప్రశంసా పత్రం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ అధికారులు మరియు సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది యొక్క పూర్తి సహకారమనీ వారు అన్నారు.

## 76 వ గణతంత్ర దినోత్సవం వేడుక తో చింతకుంట్ల పాఠశాలలకు ఆటపాటలతో పూర్వ వైభవం అలరించి తీసుకొచ్చిన విద్యార్థులు



**కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ జనవరి 26:**

76వ గణతంత్ర దినోత్సవం పునస్కరిం చుకొని కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో హైస్కూ లు ప్రైమరీ స్కూలు ప్రధాన ఉపాధ్యాయులు సిహెచ్ సంజీవ కుమార్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో సాంఘిక సాంస్కృతిక కార్యక్ర మాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ పంచాయతీ సెక్రెటరీ కృష్ణ, గ్యార యాదగిరి, బచ్చన మోని, జోగయ్య, ఏదుల కిరణ్, సిహెచ్ సంజీవ్ కుమార్, అంజిరెడ్డి, పాఠశాలల ఉపాధ్యాయులందరు. పాల్గొని గణతంత్ర దినోత్సవం గురించి భారత రాజ్యాంగ నిర్మాత విశ్వ విజ్ఞాన వేత్త, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి రాజ్యాంగం యొక్క విలువలను ఆదేశిక సూత్రాలు, ఆర్టికలు, హక్కులు, భారతదేశ ప్రజాస్వామిక, సర్వసత్తాక, సామ్యవాద, లౌకికతత్వంతో కూడుకొని ఉంది. భారత రాజ్యాంగాన్ని రాయడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు సమయం పట్టింది సుమారు రూపాయల 64 లక్షల ఖర్చుతో ప్రపంచంలో లిఖితపూర్వకంగా రాసినటువంటి అతిపెద్ద రాజ్యాంగం మనది. మన రాజ్యాంగంలో ఉన్నటువంటి హక్కులు, ఆర్టికల్స్, మీదనే మన దేశ ప్రజలందరు గర్భస్థ శిశువులు మొదలుకొని వృద్ధుల వరకు నడుచుకొని స్వేచ్ఛగా జీవిస్తున్నారు. అని రాజ్యాంగం యొక్క విలువలను తెలియజేయడం జరిగింది. గణతంత్ర దినోత్సవం పునస్కరించుకుని పాఠశాలలో నిర్వహించినటువంటి ఆటల పోటీల్లో బహుమతుల దాత బచ్చనమోని జోగయ్య గెలిచిన వారి అందరికిని బహుమతులు అందించి ప్రోత్సహించి ఈ పాఠశాలలో ఏ కార్యక్రమాలు జరిగినా నా సాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శీను, గ్రామ పెద్దలు అంజయ్య, వెంకటమ్మ, వెంకటయ్య, వెంకటేష్, గ్రామ యువకులు ఆంజనేయులు, యాదయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యాదాయిని పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చండూర్ జనవరి 26 (సూర్య టుడే):**

గట్టుప్పల్ మండల కేంద్రములో కాలురాం ఘుర్కా విద్యాదాయిని విద్యాలయం పాఠశాల లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకి ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ





**కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ జనవరి 26 :** దేవరకొండపట్టణ పరిధిలోని ఎమ్మెల్యే గారి అధికారిక క్యాంపు కార్యాలయంలో కొండమల్లె పల్లి మండలానికి సంబంధించిన కల్యాణ లక్ష్మీ షాధిముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని,40మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల గురించి కాదు...! ఐదు తరాల మన ఉజ్వల భవిష్యత్తు గురించి ఆలోచించే వాడు.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో కూతుళ్ల పెళ్లిళ్ల కోసం ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినమని, వీటిని ప్రతి అర్హులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పేదలు, రైతులు, వృద్ధులు మరియు ఇతర వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, పిఏసియస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డీ,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,మాజి జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి, తహసీల్దార్ అన్వర్ హుస్సెన్,పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల ముఖ్య నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి

**నిరుపేద కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం - టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**అప్పారెడ్డి గూడలో సంక్షేమ పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్ తదితరులు**



**నందిగామ, సూర్య టుడే (జనవరి 26)** నందిగామ మండలం అప్పరెడ్డి గూడ గ్రామంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు ప్రారంభించి, అనంతరం లబ్ధిదారులకు నియామక పత్రాలు అందజేసిన అందజేసిన ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ యాదవ్ గారు,సాట్ చైర్మన్ శివసేనారెడ్డి, మారో చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ కుమార్, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కొత్తూరు మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ పథకాలను ప్రారంభించుకోవడం చాల సంతోషంగా ఉందని.. ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమం మండలంలోని ఒక్క గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం తీసుకుందనీ అందులే భాగంగా అప్పరెడ్డి గూడ గ్రామాన్ని ఎంపిక చేశాం.. ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి అందిస్తాం పేద వారి కండ్లలో ఆనందం చూడడమే లక్ష్యం అన్నారు.. ఆనాడు రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఇండ్లు ఇచ్చారు, నేడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇండ్లను ఇస్తున్నారని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గణతంత్ర దినోత్సవ వేడుకను పురస్కరించుకొని గ్రామంలో విద్య కమిటీ**

**విద్యా కమిటీతో నర్సప్పగూడ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పూర్వ వైభవం తీసుకువస్తాం.**

**పాఠశాల అభివృద్ధి కొరకై కమిటీ - ప్రధాన ఉపాధ్యాయులు సాయి సార్**





**నందిగామ, సూర్య టుడే (జనవరి 26)**పాఠశాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేయుటకై గ్రామస్తులు, నవ యువకులు సంఘటితంగా, తమ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్య అభివృద్ధి కొరకై గ్రామంలో ఉండే నాయకులు అంతా రాజకీయాలకు అతీతంగా, ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకై విద్యా కమిటీ ఏర్పాటు చేయడం. హర్షించదగ్గ విషయం. వివరాల్లోకి వెళితే నర్సప్పగూడ గ్రామంలో 76వ, గణతంత్ర దినోత్సవ కార్యక్రమం అనంతరం గ్రామస్తులు అంత కలసికట్టుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల సంఖ్యా 32 కు చేరడంతో, ఇది ఇలాగే కొనసాగితే, గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొనసాగించడం కష్టమవుతుందన్న, ప్రధానోపాధ్యాయులు సాయి సార్ సూచన మేరకు, గ్రామంలో ఉండే గ్రామస్తులంతా పార్టీలకు అతీతంగా ఏకతాటి పైకి వచ్చి పాఠశాల విద్య అభ్యున్నతి కొరకై విద్య కమిటీని ఏకగ్రీవంగా,ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా: బంటారం రాములు, జంగిలి చిన్న మల్లయ్య, ప్రధాన కార్యదర్శి: గోవింద్ యాదయ్య, బంటారం లక్ష్మయ్య, జంగిలి కుమార్. కోశాధికారిగా: కోడిచర్ల శ్రీనివాసులు, ఏనుగో%శీ%డ కుమార్, ఎం ఎం యాదవ్, సభ్యులుగా: సి అశోక్, నక్కల అశోక్, కొంగర యాదగిరి, మెండే కృష్ణ, కాట్న సురేందర్, కొంగర భూపాల్, కాట్నా బాలరాజు. లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - మక్తగూడలో లాంచనంగా ప్రారంభించిన నాలుగు పథకాలు**

**మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో**





**కొత్తూరు, సూర్య టుడే (జనవరి 26)**ప్రజల జీవితాల్లో వెలుగు తీసుకురావటానికి ప్రభుత్వం పని చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఆదివారం కొత్తూరు మండల పరిధిలోని మక్తగూడ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ..ఆరు నూరైనా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి తీరుతుందని స్పష్టం చేశారు. ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచి,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ చేసినట్లు వివరించారు.ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా,రేషన్ కార్డు జారీ ప్రారంభిస్తున్నామని దీంతో లక్షలాది మంది పేదలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.గత ప్రభుత్వం పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్ రెడ్డి,ఎంపీడీవో అరుంధతి,ఏవో గోపాల్,ఆర్ ఐ రాంబాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘు,ఎల్లారం శేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ లు రాందాస్ నాయక్,అంబటి ప్రభాకర్,రాజు,మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా,మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్, నందిగామ మండల అధ్యక్షుడు జంగ నరసింహ, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,గ్రామ కమిటి అధ్యక్షులు దయ్యాల శ్రీను,సిద్దు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దయ్యాల మల్లేష్, వడ్డే శేఖర్,శ్రీరాములు,బోకుల రాజు, పద్మారావు,మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్,సయ్యద్ అమీర్, నరసింహ,చింత సాయి తేజేశ్వర్,శ్రీశైలం,ఎలుగని శ్రీను,వెంకటేష్, వడ్డే అశోక్,లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అనుసరించి ముందుకు సాగాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**

**మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగరవేసిన చైర్పర్సన్**






**కొత్తూరు, సూర్య టుడే (జనవరి 26)** ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలి అని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినాన్ని గణతంత్ర దినోత్సవం గా దేశ ప్రజలు జరుపుకుంటున్నారని గ్రామస్తులకు ఆమె వివారించారు. దేశ పౌరులు ప్రతి ఒక్కరు రాజ్యాంగం చదవాలని ఆమె అన్నారు. రాజ్యాంగంలోని విలువలు కాపాడుతూ...పౌరులకు ఉన్న హక్కులను వినియోగించు కోవాలన్నారు. ఎందరో త్యాగదనుల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని వచ్చిన స్వాతంత్రంలో ప్రజలకు చట్టలని రూపొందించాలనే సంకల్పంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కష్టపడి రాజ్యాంగ పీఠిక రూపొందించారని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ,వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,సోమ్లా నాయక్, మాదారం నరసింహ గౌడ్, మాధవి గోపాల్ గౌడ్,కమ్మరి జయమ్మ జనార్దన్ చారి, బ్యాగరి ప్రసన్న లత యాదయ్య, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఘనతంత్ర వేడుకల లో బిజెపి



**షాద్ నగర్, సూర్య టుడే, న్యూస్ ప్రతినిధి (జనవరి 26):** పట్టణములో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు వివిధ ప్రాంతాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో త్రివర్ణ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. జండా కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, మల్ చలం మురళి,పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్, చేగు సుధాకర్,లష్కర్ నాయక్,బాల్ రెడ్డి, జంబుల నర్సింహా, కుడుముల బాల్ రాజ్, గజల్ ప్రవీణ్,అనిల్ గౌడ్, రవి,తదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అధికారులకు ప్రజాప్రతినిధులకు భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229

సోమవారం,
జనవరి 27, 2025

www.sai suryaa.com

# ప్రభుత్వ కార్యాలయలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**షాద్ నగర్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (జనవరి 26):** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయం పోలీస్ ఏసిపి రంగస్వామి సార్, పోలీస్ సిఐ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న బాబు, గ్రంధాలయ చైర్మన్ కే. మదన్మోహన్ రెడ్డి, ఎంపీడీఓ, ఆర్డిఓ, కార్యాలయం లో మరియు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కేశంపేట్ రోడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, దాదాపుగా అన్ని ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు జెండా ఎగురవేసి, అధికారులకు ప్రజాప్రతినిధులకు కార్యకర్తలకు యువకులకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ ఉప్పల్ గట్టు స్వయంభు వీరభద్ర స్వామి దేవాలయం సందర్శించిన - వివిధ పార్టీల నాయకులు

**చండూర్ జనవరి 26 (సూర్య టుడే):** గట్టుప్పల్ మండల కేంద్రములోని శ్రీ శ్రీ ఉప్పల్ గట్టు గుట్ట పైన వెలసిన స్వయంభు వీరభద్ర స్వామి దేవాలయ నీ సందర్శించిన మాజీ జేపీటీసీ సభ్యుడు



కర్నాటి వెంకటేశం, మాజీ ఎంపీపీ గీత శ్రీనివాస్, వీరభద్ర స్వామి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జెల్ల వెంకటేశం, గౌరవ అధ్యక్షులు జెల్ల షణ్ముఖి, ట్రస్ట్ సెక్రటర్ జెల్ల యోగానందం, ట్రస్ట్ సభ్యులు జెల్ల మారయ్య, జెల్ల శ్రీశైలం, నామని బుచ్చయ్య, కర్నాటి వెంకటేశం, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్, పెద్ద ఎత్తున భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా షరతులు లేకుండా ఇవ్వాలి

- మాజీ ఉపసర్పంచ్ పగడాల శ్రీశైలం డిమాండ్
- రాళ్లు రప్పలు పేరుతో ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం
- కోదండ రెడ్డికి వినతి పత్రం అందజేత
- సభ ముందు కాంగ్రెస్ నాయకులతో వాగ్వాదం



**యాచారం సూర్య న్యూస్ (జనవరి 26):.** రైతులకు ఐదు ఎకరాల లోపు ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా ఇవ్వాలని మాజీ ఉపసర్పంచ్, బీజేవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పొడర్ డిమాండ్ చేశారు. ఆదివారం తక్కలపల్లిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రారంభించిన సభలో కోదండ రెడ్డికి రైతు సమస్యల పైన వినపత్రం అందజేశారు. కాంగ్రెస్ నాయకులకు, పగడాల శ్రీశైలం కు వాగ్వాదం కొంతసేపు జరిగింది. ఎస్సీ ఎస్టీ బీసీ ఓబీసీలకు ప్రభుత్వ భూమి రాళ్లు రప్పలు గుట్టలు పేరుతో రైతు భరోసా కింద సర్వే నెంబర్లను తీసేయడం అయిన తప్పు పట్టారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమంలో భూమిలేని వారికి 12 వేలు ఇవ్వడం స్వాగతించారు. కానీ ఒక ఎకరం గవర్నమెంట్ భూమి ఉన్నవారికి ఆత్మీయ భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ప్రతి ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు.

## చండూర్ మున్సిపాలిటీ ఇందిరా గాంధీ చౌరస్తాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చండూర్ జనవరి 26 (సూర్య టుడే):**
చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ అద్వర్యం లో జాతీయపథకాన్ని ఎగురవేసి గణతంత్ర వేడుకలు నిర్వహించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను స్మరిస్తూ.. సెల్యూట్ చేసే రోజు కూడా ఇదే. అమర వీరుల త్యాగాలను గుర్తుతెచ్చుకుంటూ.. మన గుండెల్లో నిండిన దేశభక్తిని చాటుతూ.. సగర్వంగా మన భరతమాతకు వందనాలు తెలుపుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు , కల్మికొండ పారిజాత జనార్దన్, నల్లగంటి మల్లేశం, మంచుకొండ సంజయ్, కొన్రెడ్డి యాదయ్య, రామ్మూర్తి, భూతరాజు వేణు, ముజ్జు, పున్న ధర్మేందేర్, బీమనపల్లి శేఖర్, సంకోజు బ్రాహ్మ%శీ%, గండూరి జనార్దన్, కల్లెట్ల మారయ్య, ఇర్గి వెంకటేశం, ఖలీల్, జావిద్, తదితరులు పాల్గొన్నారు.ద

### జెండా పండుగకు విద్యార్థులకు బహుమతులు

# ఇవ్వడంతో ఎంతో ఆనందపడతారు..

కానం ప్రేమ్ కుమార్ గౌడ్





**షాద్ నగర్, సూర్య టుడే, న్యూస్ ప్రతినిధి (జనవరి 26):** 76'వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కేశంపేట్ మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు, గ్రామ యువ నాయకుడు కానం ప్రేమ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు "జామెంట్రీ బాక్స్" మరియు ఆటల పోటీలో గెలిచినటువంటి విద్యార్థులకు బహు మతులు కూడా అందజేయడం జరిగింది.కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు. ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం ,స్వతంత్ర దినోత్సవం. మరియు మహనీయుల జయంతులకు, ఆటలు, పాటలు, వ్యాసరచనల, లో పాల్గొనే విధంగా అవగాహన కల్పించి ,వారికి బహుమతులు పుస్తకాలు చదువుకోవడానికి అవసరమైన వస్తువులు ఇవ్వడంతో ఎంతో సంతోషపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు ప్రజాప్రతినిధులు నాయకులు స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నెహ్రూ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి**
**గణతంత్ర దినోత్సవ వేడుకలు అనంతరం గ్రంధాలయ కమిటీ నాయకులకు సన్మానం**





**షాద్ నగర్, సూర్య టుడే న్యూస్, ప్రతినిధి (జనవరి 26)** షాద్ నగర్ పట్టణ మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డులో చాచా నెహ్రూ విగ్రహం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ నాయకుడు ఇంజమూరి గోపాల్, టాప్ సన్ వెంకటేష్, ఆర్ ఎన్ రాజు, ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తో పాటుం పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జాతీయ పతాకావిష్కరణ తర్వాత జాతీయగీతం తో వందన సమర్పణ గావించి, కార్యక్రమానికి విచ్చేసిన పలువురు చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నూతన గ్రంథాలయ చైర్మన్ కొప్పుల మదన్మోహన్ రెడ్డి, గ్రంథాలయ ఆర్గనైజర్ మరియు మీడియా సెక్రెటరీ అల్వాల దర్శన్ గౌడ్, లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంజమూరి గోపాల్ తో పాటు టాప్ సన్ వెంకటేష్, గుర్రం రవీందర్ రెడ్డి,మాజీ వార్డ్ సభ్యుడు ఆర్ఎన్ రాజు, మధుసూదనా చారి, న్యాయ వాదులు కృష్ణశర్మ, నరేందర్, రఘుమారెడ్డి, జీవన్, సంపత్, వెంకట్ రెడ్డి, యాదయ్య లతో పాటు మీడియా మిత్రులు, పలువురు కాలనీ వాసులు పాల్గొని గణతంత్ర దినోత్సవ సంబరాలను అంబరాన్ని అంటించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు తమ కాలనీలో ఘనంగా జరగడం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

# మాట తప్పం... 6 గ్యారంటీలు అమలు

**-రాష్ట్ర వ్యవసాయ సంక్షేమ శాఖ చైర్మన్ కోదండ రెడ్డి -ఫార్మా లో పోర్తు సిటీ ఏర్పాటు**
**-నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు -సాగు చేసే భూములకే రైతు భరోసా**
**-గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక -తక్కలపల్లిలో నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభం**
**-ప్రజలు కోరుకున్న ప్రభుత్వం ఇది - మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు**

**యాచారం సూర్య న్యూస్ (జనవరి 26):.** 2024 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను 6 గ్యారంటీ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలో తక్కల్లపల్లి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు కోదండ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి అధ్యక్షతనతో సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. తక్కలపల్లిలో 2011 జనాభా ప్రకారం 1569 మంది, 370 8 కుటుంబాలు ఉన్నాయి. లబ్ధిదారులకు 109 మంది, రేషన్ కార్డులు 107, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 79, రైతు భరోసా 874 మందికి కోదండ రెడ్డి చేతుల మీదుగా ప్రోస్టింగ్స్ అందజేశారు. ప్రతి గ్రామంలో ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజా పాలనలో నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 13 నెలలు పూర్తి చేసిందన్నారు. కానీ ఉచిత బస్సు, ఉచిత కరెంటు, గ్యాస్, రైతు రుణమాఫీ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు జరిగిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆశీర్వదిస్తున్నారని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల ఆకాంక్ష నెరవేరిందని అన్నారు యాచారం మండలంలో ఫార్మాలో పోర్ట్ సిటీ ఏర్పాటు



చేస్తుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే కృషి జరుగుతుందన్నారు. యాచారం ప్రాంతం కరువు కాలంతో కొట్టుమిట్టాడుతుందని, నీటిని నిలువ చేసే ఏర్పాటు కోసం కృషి ప్రభుత్వంతో మాట్లాడానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నామన్నారు. సాగు చేసే భూములకి రైతు భరోసా వస్తుందని ఆయన చెప్పారు. రేషన్ కార్డులు ప్రతి ఒక్కరికి అర్హులని కోరారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఇండ్లు, రేషన్ కార్డు, ఇవ్వలేదన్నారు. ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ను ప్రశ్నించడం సరికాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్, మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్, కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు అమృత సాగర్, మద్దెల వెంకటేష్, పోలమోని రామకృష్ణ, యాచారం తహసిల్దార్ అయ్యప్ప, ఏడి సుజాత, వ్యవసాయ మండల అధికారి రఘునాథ్, ఎంపీఓ శ్రీలత, ఏపీవో లింగయ్య, ఆర్ ఐ రామకృష్ణ, కప్పరి మురళి, సెక్రటరీలు , ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

**మండల ప్రత్యేక అధికారి రాజా రత్నం**
**పోమల్ పల్లిలో లాంచనంగా ప్రారంభించిన నాలుగు పథకాలు**



**షాద్ నగర్, సూర్య టుడే, న్యూస్, ప్రతినిధి (జనవరి 26):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలు అర్హులైన అందరికీ అందుతాయని కేశంపేట్ మండల ప్రత్యేక అధికారి రాజారత్నం అన్నారు. ఆదివారం కేశంపేట్ మండల పరిధిలోని పోమల్ పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు లాంఛనంగా ప్రారంభించిన కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజారత్నం మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. రైతు భరోసా ద్వారా వ్యవసాయానికి యోగ్యం కానీ భూములకు తప్ప వ్యవసాయం చేస్తున్న ప్రతి గుంటకు డబ్బులు అందుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమంలో 2023 సంవత్సరంలో 20 రోజులు పనికి ఆహార పథకంలో పనిచేసి భూమిలేని కూలీలకు మాత్రమే సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు గురవుతుండేవారిని ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ పథకాలు నిరంతరంగా కొనసాగుతాయని అర్హులైన ప్రతి ఒక్కరికి అందేందుకు కృషి చేస్తామన్నారు. రేషన్ కార్డులు లేకపోవడంతో గతంలో ఆసుపత్రులకు వెళ్ళినప్పుడు తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని గ్రామస్తులు అన్నారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం ద్వారా అందుతుండడంతో ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో కొత్త రేషన్ కార్డులు 92 ఇందిరమ్మ ఇల్లు 66 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 5 రైతు బరసు ద్వారా 1215 మందికి రెండు కోట్ల 15 లక్షల 41వేల రూపాయల ఖాతాలో పడనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆజం అలీ, ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంపీ ఓ కిష్టయ్య, మండల వ్యవసాయ అధికారిని శిరీష మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, నాయకులు కర్ణాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పర్వతాలు, రాజేందర్ రెడ్డి, రాములు, ఇంద్రమ్మ గ్రామ కమిటీ నెంబర్లు కృష్ణయ్య, శ్రీనివాస్, ముత్యాల రెడ్డి, బాలమణి, చంద్రయ్య, పర్వతాలు, గ్రామ కార్యదర్శి ధనుంజయ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నల్లగొండ ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నల్గొండ జనవరి 26 (సూర్య టుడే):** నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రెస్ క్లబ్ భవనంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పులిమామిడి మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన అనంతరం జర్నలిస్టులందరికీ నల్లగొండ ప్రెస్ క్లబ్ తరపున ఆయన కార్యదర్శి గాదె రమేష్, కోశాధికారి దండంప ల్లి రవికుమార్ లతో కలిసి గణతం త్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు లందరూ పరస్పరం శు భాకాంక్షలు తెలుపుకున్నారు. తదనంతరం కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టు మిత్రులకు మిఠాయిలు పంపిణీ చేసి అల్పాహార, తేనీటి విందు కూడా ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేం ద్రంలోని జర్నలిస్టులకు రెండు రో జులపాటు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు అదే విధంగా రన్నరప్ లకు బహుమతుల ప్రధానం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని త్వరలో తలపెడుతామని వెల్లడించారు. అదే విధంగా నల్లగొండ ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఐకాన్ ఆసుపత్రి సౌజన్యంతో సిద్ధం చేసి ఒకే వేదికపై క్రీడా బహుమతులు, హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సలహాదారు గుండగోని జయ శంకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరెడ్డి, సల్వాది జానయ్య, ఎన్నమల్ల ర మేష్ బాబు, షరీఫ్, జానీ బాయ్, వెంకట మధు, నరేందర్, కత్తుల హరి, కత్తుల యాదగిరి, పెద్దగోని మధు, గిరి, చంద్రశేఖర్, సందీప్, వాడపల్లి మధు, సతీష్, యాదగిరి జనార్దన్, సాయి, ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్, ఆసిఫ్, స్వామి, రాజు, ఎం సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ గా గట్టుపల్లి నర్సిరెడ్డి



**నాంపల్లి సూర్య టుడే న్యూస్ జనవరి 26** 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లిలో 10వ తరగతి విద్యార్థుల విద్యార్థులకు సాయంకాల సమయంలో స్పెషల్ కాసులు, పిల్లలకు బ్రెయిన్ శార్పుగా ఉండాలంటే నిరుపేద పిల్లలు డ్రై ఫ్రూట్స్ తినాలనే ఆలోచనతో వేదికపై తక్షణమే పదివేల రూపాయలను అందజేశారు.ఇలాంటి కార్యక్రమాలు ఇంకెన్నో చేస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో భాగంగా నాంపల్లి మండల ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నాంపల్లి జనవరి 26 (సూర్య టుడే)**శుంకిశాల గ్రామంలో 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా. గ్రామపంచాయతీ కార్యాలయం , అంగన్వాడి సెంటర్, ప్రాథమిక పాఠశాల, మరియు అంబేద్కర్ చౌరస్తా, వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న భాషిపాక రామన్న గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగం ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత. సాంఘిక. ఆర్థిక. రాజకీయ న్యాయం జరిగినప్పుడే అందరికీ సమాన అవకాశాలు దక్కుతాయని భావించిన ప్రపంచ మేధావి. భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు. సర్వ సత్తాక. సార్వభౌమ.లౌకిక. ప్రజాస్వామ్య.గణతంత్ర. రాజ్యాన్ని నిర్మించాలని. 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి ఎన్నో నిద్ర లేని రాత్రులు గడిపి భారత రాజ్యాంగాన్ని రచించారని. తను రాసిన రాజ్యాంగ రచనను 1949 నవంబర్ 26 న సమర్పించారు. దానిని భారత ప్రభుత్వం 1950 జనవరి 26 ఆమోదించిన సందర్భంగా ఈరోజు గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని. భారత రాజ్యాంగ వల్ల విద్య. ఉద్యోగ.రాజకీయ రంగంలో రిజర్వేషన్లు. ఓటు హక్కు. జీవించే హక్కు. సమానత్వం హక్కు. ఇలా ప్రజల కోసం ఎన్నో హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచారని. అంబేద్కర్ గారు చేసిన సేవలను గుర్తు చేశారు. వారి త్యాగ స్ఫూర్తితో గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నూతన్ కుమార్ , అంగన్వాడి టీచర్ ఎదమ సుమతమ్మ, మాద లచ్చయ్య, అందుగుల వెంకటయ్య, , మద్ది నాగేష్, బుడిగపాక గోవర్ధన్, నేతాళ్ళ కిరణ్, ఎర్రయ్య, లక్ష్మయ్య, సత్తయ్య ,బాబు,ఆంజనేయులు ,రామకృష్ణ , శేఖర్ ,ఉపాధ్యాయులు. యువకులు. విద్యార్థులు. గ్రామ ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.లి



సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
సోమవారం,
జనవరి 27, 2025
www.sai suryaa.com

# తిరుమల, తిరుపతి అభివృద్ధికి విజన్ 2047 : టీటీడీ ఈవో



**తిరుమల :** తిరుమల ,తిరుపతి అభివృద్ధికి విజన్ –2047ను తయారు చేశామని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. అలిపిరి బేస్ క్యాంప్, బహుళస్థాయి పార్కింగ్, స్మార్ట్ పార్కింగ్, నూతన లింక్ రోడ్డుల నిర్మాణం, సబ్ వే ల నిర్మాణం, రామ్ భగీచ, బాలాజీ బస్టాండ్, పాత సత్రాలను పునర్నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో ఆదివారం జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణ, అవసరమైన పార్కింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని వివరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు జాతీయ నాయకులు అకుంఠిత దీక్షతో ఎన్నో త్యాగాలు చేశారని, అలాంటి వారిని టీటీడీ ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

టీటీడీ నిర్వహణలోని అన్ని ఆలయాలలో జీయంగార్లు, ఇతర ప్రముఖ ఆగమశాస్త్ర నిపుణుల సలహాల మేరకు నిత్య కైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఫిబ్రవరి 4న రథసప్తమికి విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.హిందు ధర్మ ప్రచారంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ రాజ్ వద్ద ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26వ తేది వరకు నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.శ్రీవారి లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాలలో వినియోగించే నెయ్యి నాణ్యతను పూర్తి స్థాయిలో గుర్తించేలా అత్యాధునిక పరికరాలతో ల్యాబ్‌ను త్వరలో ప్రారంభిస్తున్నామని, ఇందుకోసం రూ.70 లక్షల విలువైన రెండు యంత్రాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు విరాళంగా అందించిందని వెల్లడించారు.

# కమిషనర్‌ని సస్పెండ్ చేసేంతవరకు నిరాహార దీక్ష కొనసాగిస్తా: అప్పిరెడ్డి



**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లాలోని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ తాగి విధులు నిర్వర్తిస్తూ.. బీఆర్ఎస్ నాయకులపై దౌర్జన్యం చేస్తున్న కమిషనర్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని ఆందోళనలు కొనసాగుతున్నాయి. నేరేడుచర్ల మున్సిపల్ ఆఫీసు ఎదుట డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి రెడ్డి ఆమరణ నిరహార దీక్ష చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు మద్దతు ప్రకటించారు. వివరాల్లోకి వెళ్తే.. ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డిపై వ్యక్తిగతంగా దూషించిన కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అవినీతి కమిషనర్ అశోక్ రెడ్డి పై చర్యలు తీసుకొని విచారణ జరిపించాలన్నారు.ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ..కమిషనర్ తనపై వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని, కారుతో గుద్ది అంతమొందించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గతంలో ఒకటి, రెండు బిల్లులు పెండింగ్ ఉన్నాయని, దాని గురించి అడగడానికి వస్తే.. నీకు మునిసిపాలిటీలో ఏం పని బయటకు వెళ్లమని మాటలకి చెప్పలేని విధంగా దుర్భాషలాడినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం ప్రజాప్రతినిధులకే గౌరవిం ఇవ్వకపోతే సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నించారు.. ప్రభుత్వ ఉద్యోగిలా కాకుండా ఓ రాజకీయ పార్టీ నాయకుడిలా వ్యవహరించాడన్నారు. అటువంటి కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే అకారణంగా అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కమిషనర్‌ని సస్పెండ్ చేసేంతవరకు నిరీక్షణ దీక్ష కొనసాగిస్తానని తెలిపారు.

# ప్రతి పౌరుడిపై రాజ్యాంగాన్ని పాటించాల్సిన బాధ్యత: సీజే జస్టిస్ సుజయ్ పాల్



**హైదరాబాద్:** రాజ్యాంగాన్ని పక్కాగా పాటించడంతోపాటు రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ అన్నారు. రాజ్యాంగ రూపకర్తలు ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైకోర్టు ప్రాంగణంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచామన్నారు. హైకోర్టులో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశామని వెల్లడించారు. 10 జిల్లా కోర్టుల్లో డిజిటలైజేషన్ చేశామని తెలిపారు. ఇటీవల హైకోర్టు, జిల్లా, తాలూకా కోర్టుల్లో కక్షిదారుల సౌకర్యార్థం మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.హైకోర్టు నూతన భవనానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని తెలిపారు. అధునాతన సౌకర్యాలతో ఈ భవనం ఉంటుందని చెప్పారు. పెండింగ్ కేసులు న్యాయమూర్తులకు సవాల్ లాంటివని వెల్లడించారు. న్యాయవాదుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. గతేడాది జనవరిలో 2.31 లక్షల పెండింగ్ కేసులు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్యను 2.29 లక్షలకు తగ్గించిచామన్నారు. కీలక కేసుల వాదనలు, ప్రఖ్యాతిగాంచిన లాయర్లను యువ న్యాయవాదులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

# విజయసాయి రెడ్డి రాజీనామాపై వైసీపీ మాజీ మంత్రి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి :** వైసీపీ కీలక నాయకుడు విజయసాయి రెడ్డి రాజీనామాపై అదే పార్టీకి చెందిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖలోని వైసీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు.వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నానని స్వయంగా విజ యసాయి చెప్పారని తెలిపారు. నాయకులను ఏ విధంగా తయారు చేయాలో జగన్‌కు తెలుసని, ఆయనొక టార్చ్‌బేరర్ అని అన్నారు. నాయకుల మీద రాజకీయంగా ఒత్తిడి ఉంటుందని, కొంత మంది తట్టుకుంటారు. మరి కొంతమంది తట్టుకొని నిలబడలేరని పేర్కొన్నారు.రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులో లేదని, రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల హక్కులను వైసీపీ కాపాడుతుందని వెల్లడించారు. దావోస్ పర్యటనలో చంద్రబాబుపర్యటించి పెట్టుబడులు రాకపోయేసరికి మాట మార్చారని దుయ్యబట్టారు.

# భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో అంబేద్కర్, జాతీయ జెండాకు అవమానం..




**యాదాద్రి భువనగిరి :** గణతంత్రం రోజున భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో అంబేద్కర్‌కు, జాతీయ జెండాకు అవమానం జరిగింది. భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటం లేకుండా జాతీయ జెండాను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎగరవేశారు. దీంతో అంబేద్కర్ చిత్రపటం లేకపోవడంపై బీఆర్ఎస్, వ్యక్తం చేశాయి.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చండూర్ జనవరి 26 (సూర్య టుడే):** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా విముక్తి పొందిన భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా రూపొందడానికి 2సంవత్సరాల 11నెలల 18రోజులు అవిశ్రాంతంగా కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారని కొనియాడారు. మహనీయుల స్ఫూర్తి తో దేశసేవ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశప్రజలకు అన్నం పెట్టే రైతన్నలను, దేశాన్ని కంటికి రెప్పలా కాపాడే సైనికుల సేవలను కొనియాడుతూ జై జవాన్ జై కిసాన్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను, అన్నెపర్తి యాదగిరి, సామ వెంకట్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, సోమ శంకర్, యువ మోర్చా అధ్యక్షులు దోటి శివ, సీనియర్ నాయకులు బిజిలి యాదయ్య, దుస్స గణేష్, చిట్టిప్రోలు వెంకటేశం, తోకల రవీందర్, చెరిపల్లి కృష్ణ, అచ్చాలు గౌడ్, కటకం నరేష్, కారింగు విజయ్, వేముల పవన్, శంకర్ యాదవ్, లవకుమార్, మల్లిఖార్జున్, సోమ రాజు, గండూరి మల్లేష్, సంగెపు సాయి, బుషిపాక ప్రణీత్, పాలకూరి నరసింహ, నాగరాజు, తలారి సాయి, నరేష్, రాందేవ్, భరత్, పాల్గొన్నారు.

# ఢిల్లీలో హంగ్ పార్టీలకు ఖంగ్ ?



**ఢిల్లీ :**ఆప్ లో కూడా వర్గ పోరు అధికార పార్టీలో ఉండాల్సిన జాద్యాలు అన్నీ కూడా కలగలిసి చీపురు పార్టీకి కొత్త భారాన్ని కలిగిస్తున్నాయని అంటున్నారు.మరో పది రోజులలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. మొత్తం డెబ్బై స్థానాలు ఉండే శాసనసభకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగుతోంది. అదే నెల 8వ తేదీన ఫలితాలు వెలువడతాయి. ఈసారి ఢిల్లీ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతోంది.

అధికారంలో ఉన్న ఆప్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీల మధ్య హొరాహొరీగా పోటీ నడుస్తోంది. మధ్యలో కాంగ్రెస్ కూడా చేరింది. ఆ పార్టీకి కొన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో మంచి బలం ఉంది. పదిహేనేళ్ళ పాటు ఢిల్లీని ఏలిన కాంగ్రెస్ కి కొన్ని వర్గాలలో బలమైన ఓటు బ్యాంక్ ఉంది.దాంతో కీలకమైన అసెంబ్లీ నియోజకవర్గాలలో త్రిముఖ పోరు సాగుతోంది. కాంగ్రెస్ ఈ భీకరమైన పోరులో గెలుస్తుందా అంటే ఏమో తెలియదు కానీ ఆ పార్టీ ఓట్లు గణనీయంగా పట్టుకుని పోతే అది అంతిమంగా ఆప్ అధికారానికి చేటు తెస్తుంది అని అంటున్నారు.ఇక బీజేపీ విషయం తీసుకుంటే 2020 అసెంబ్లీ ఎన్నికల కంటే కూడా ఈసారి బలాన్ని బాగా పెంచుకుంది. డబుల్ ఇంజన్ సర్కార్ అన్న ప్రచారం ఈసారి ఢిల్లీ వీధులలో మారు మోగుతోంది. దాంతో గతం కంటే బీజేపీకి ఎక్కువ ఆదరణ దక్కుతోంది. అయితే అది అధికారం దక్కించుకేటంతగా ఉంటుందా అన్నది చర్చగా ఉంది.ఇక ఆప్ గత పన్నెండేళ్ళుగా నాన్ స్టాప్ గా అధికారంలో ఉంది. ఆ పార్టీ విషయంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అని అంటున్నారు ఈసారి ఆప్ కి బదులుగా బీజేపీని ఎన్నుకోవాలని భావిస్తున్న వర్గాలు పెరిగాయని చెబుతున్నారు. కేజ్రీవాల్ క్రేజ్ కూడా గతంతో పోలిస్తే తగ్గుతోంది.ఆప్ లో కూడా వర్గ పోరు అధికార పార్టీలో ఉండాల్సిన జాద్యాలు అన్నీ కూడా కలగలిసి చీపురు పార్టీకి కొత్త భారాన్ని కలిగిస్తున్నాయని అంటున్నారు. అయితే గతంలో దక్కిన 60కి పైగా సీట్లు ఈసారి దక్కకపోయినా సగానికి సగం అయినా ఆప్ కి వస్తాయన్న విశ్లేషణలు ఉన్నాయి.అదే కనుక జరిగితే మాత్రం ఢిల్లీలో మ్యాజిక్ ఫిగర్ అయిన 36 సీట్లు ఏ పార్టీకి దక్కే సూచనలు ఉండవని అంటున్నారు. అపుడు హంగ్ రావచ్చు అని చెబుతున్నారు. కొన్ని సర్వేలు కూడా ఇదే విషయం చెబుతున్నాయి. అయితే ఆప్ కి ఏ ముప్పయి సీట్లో దక్కి కాంగ్రెస్ కి ఆరేడు సీట్లు దక్కినా ఆప్ కాంగ్రెస్ కలసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు అని అంటున్నారు.అదే సమయంలో బీజేపీకి మాత్రం హంగ్ వస్తే ఆ చాన్స్ అసలు ఉండదని అంటున్నారు. బీజేపీ కచ్చితంగా 36 సీట్లకు పైగా తెచ్చుకుంటేనే అధికార పీఠం ఎక్కగలదు. మరి కాంగ్రెస్ ఇక్కడ రాజకీయం మార్చడానికి తగిన భూమికను పోషిస్తోంది. కాంగ్రెస్ తాను బలపడి కొన్ని సీట్లు సాధిస్తే అది ఆప్ కి సహాయంగా ఎన్నికల తరువాత మారవచ్చు. అలా కాకుండా తాను గెలవకుండా ఓట్లు భారీగా చీలిస్తే మాత్రం అది బీజేపీకి ప్లస్ అవుతుంది. అపుడు ఆప్ అధికారానికి దూరం అవుతుంది అని అంటున్నారు. ఈ విధంగా ఢిల్లీ రాజకీయ సమీకరణలు ఉంది.

# ఆలస్యం చేశాడని క్యాబ్ డ్రైవర్ పై మహిళ దాడి



**ముంబై :** ముంబై ఎయిర్ పోర్టు నుంచి ఇటీవల ఓ వీడియో వైరల్ గా మారింది. విమానం తప్పిపోయిందనే కారణంతో ఓ మహిళ ఓలా క్యాబ్ డ్రైవర్ పై దాడికి పాల్పడిందిఇటీవల కాలంలో హింసకు పాల్పడటం ద్వారా తమ కోపాన్ని ప్రదర్శించే ఘటనలు ఎక్కువగా తెరపైకి వస్తున్నాయి. అవతలి వ్యక్తి తమకంటే హొదాలోనో, స్థోమతలోనో తక్కువ వారిగా అపినిస్తే వెంటనే చేయి చేసుకోవడం పరిపాటిగా మారిందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో తాజాగా ఎయిర్ పోర్టుకు ఆలస్యంగా తీసుకెళ్లాడని ఆరోపిస్తూ క్యాబ్ డ్రైవర్ పై మహిళ దాడికి పాల్పడింది.అవును... ముంబై ఎయిర్ పోర్టు నుంచి ఇటీవల ఓ వీడియో వైరల్ గా మారింది. విమానం తప్పిపోయిందనే కారణంతో ఓ మహిళ ఓలా క్యాబ్ డ్రైవర్ పై దాడికి పాల్పడింది. ఎక్స్ లో షేర్ చేయబడిన ఈ వీడియోలో.. డ్రైవర్ పై కోపంతో ఊగిపోతూ అతడిని తన్నడం, కొట్టడం.. ఫ్లైట్ మిస్ అయిపోవడానికి అతనిపై నిందలు వేయడం కనిపిస్తుంది.వాస్తవానికి ఆమె ఇంటి నుంచి ఆలస్యంగా బయలుదేరినట్లు చెబుతున్నారు. అయితే.. ఆ కారణంగా ఆ మహిళ తన ఫ్లైట్ మిస్ అయితే.. ఆమె తన తప్పును అంగీకరించకుండా,

దాన్ని కప్పిపుచ్చుకుంటూ క్యాబ్ డ్రైవర్ పై తన ప్రతాపాన్ని చూపింది.. ఇది అతడి నిర్లక్ష్య ఫలితం అంటూ మండిపడింది.దీంతో... ముంబై ట్రాఫిక్ పై అవగాహన ఉన్నవారి ఎవరైనా కాస్త ముందుగానే బయలుదేరాలన్న ఇంగితం ఆమె కలిగి లేనట్లున్నారని అంటున్నారు. ఈ సమయంలో క్యాబ్ డ్రైవర్ పై ఆమె ప్రవర్తన దూకుడుగా ఉండటమే కాకుండా.. చాలా అగౌరవంగా కూడా ఉంది. ప్రస్తుతం ఈ వీడియోలో ఆ మహిళ ప్రవర్తనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ సమయంలో నిత్యావసర సేవలు అందించేందుకు ఎక్కువ గంటలు పనిచేసే ఇలాంటి వారి విషయంలో ఈ తరహా చర్యలు ప్రతికూల వాతావరణాన్ని సృష్టిస్తున్నాయనే కామెంట్లు వినిపిస్తున్నాయి. వీటిపై స్పందిస్తున్న పోలీసులు.. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు సమీపంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని కోరారు.

# మీర్ పేట మాధవి మర్డర్ కేసులో మరిన్ని దారుణ నిజాలు




**మీర్ పేట:**ఈ హత్య ఉదయం 6-7 గంటల మధ్యలో జరిగిందని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.సంచలనంగా మారిన మీర్ పేట మాధవి మర్డర్ విషయంలో మరిన్ని దారుణ నిజాలు వెలుగు చూశాయి. పోలీసుల విచారణలో భార్యను హత్య చేసినట్లుగా నిందితుడు ఒప్పుకున్నప్పటికి.. దానికి సంబంధించిన ఆధారాలు.. సాంకేతిక రుజువుల్నిసేకరించటం పోలీసులకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో అత్యాధునిక టెక్నాలజీని వాడుకున్న పోలీసులు.. ఎట్టకేలకు ఈ దారుణ హత్య కేసు విచారణలో పురోగతి సాధించినట్లుగా చెబుతున్నారు. పక్కా ప్లాన్ తో.. అత్యంత కిరాతకంగా భార్యను హత్య చేయటం ఒక ఎత్తు అయితే.. ఆమె శరీరాన్ని మాయం చేసేందుకు ఎంచుకున్న మార్గం మాత్రం నోటి వెంట మాట రాకుండేలా చేసిందని చెప్పాలి.కనుమ పండుగ రోజు ఉదయాన్నే భార్య వెంకట మాధవిని భర్త గురుమూర్తి హత్య చేసినట్లుగా గుర్తించారు. ఈ హత్య ఉదయం 6-7 గంటల మధ్యలో జరిగిందని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అనంతరం భార్య డెడ్ బాడీని మాయం చేసేందుకు పథకాన్ని సిద్ధం చేసుకున్న నిందితుడు.. ఆపై తన ప్లాన్ ను అమలు చేయటం ప్రారంభించారు. భార్య శరీరాన్ని ఐదారు ముక్కలుగా నరికేసి.. అనంతరం బాత్రూంలోని బకెట్ లో ఒక్కొక్కటిగావేయటం.. వాటిని వాటర్ హీటర్తో పెద్ద ఎత్తున ఉడికించి.. అనంతరం ఎముకల్ని వేరు చేశాడు. ఆ ఎముకల్ని గ్యాస్ పొయ్యి మీద మంటల్లో కాల్చేశాడు. అనంతరం వాటిని విరగొట్టాడు.అలా ఉదయం నుంచి రాత్రి వరకు ఇదే పనిలో మునిగిపోయిన గురుమూర్తి.. చివరకు భార్య శరీరాన్ని మాంసం ముద్దగా మార్చేసి.. చెరువులో కలిపేశాడు. తర్వాత ఇంటికి వచ్చి.. ఇల్లు మొత్తాన్ని శుభ్రంగా కడిగేశాడు. అయితే.. కనిపించనిగుర్తించటంతోపాటు..సేకరించారు.

# హ్యాపీ రిపబ్లిక్ డే అంటూ అర్జున్ సర్కార్ సెల్యూట్.. హిట్ 3 లుక్‌తో నాని థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

గతేడాది సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హిట్ ఫ్రాంఛైజీ హిట్ 3 ఇప్పటికే శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన హిట్, హిట్-2 చిత్రాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. ఇక హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ గ్లింప్స్ విడుదల చేశారని తెలిసిందే. మంచు పర్వతాల మధ్య కారుతో దూసుకుపోతున్న హిట్ ఆఫీసర్‌ని ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు ఛేజ్ చేస్తున్న సన్నివేశాలు హైప్ పెంచేస్తున్నాయి.



భారతదేశం, భారతీయుల అమర స్ఫూర్తికి వందనం. హిట్ టీం తరపున గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. 3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి వస్తోందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. నాని గన్ పట్టుకొని సెల్యూట్ చేస్తున్న పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని వాల్‌పోస్టర్ సినిమా, నాని హోం బ్యానర్ యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు నాని. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# రిపబ్లిక్ డే స్పెషల్.. హైప్ పెంచేస్తున్న సుధీర్ బాబు సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర లుక్




టాలీవుడ్ యాక్టర్ నవ దళపతి సుధీర్ బాబు నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ జటాధర తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. రిపబ్లిక్ డే సందర్భంగా వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. పాపులర్ జీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం కానుంది. యాక్షన్‌తో నిండిన, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో సాగే జటాధార మీ మనసును కదిలించబోతుంది. షూటింగ్ ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది. అంటూ రిపబ్లిక్ డే సందర్భంగా అప్‌డేట్ అందించారు మేకర్స్. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించే నిర్మాణ విలువలతో సినిమా ఉండబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. ఈ చిత్రాన్ని శివన్ నారంగ్, ప్రేర్నా అరోరా, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతేడాది హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్ బాబు. ఈ సారి రూటు మార్చి సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌తో రాబోతుండటంతో ప్రేక్షకుల్లో పెరిగిపోతుంది.

# 'దళపతి 69' నుంచి విజయ్ సెకండ్ లుక్ రిలీజ్



తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు. రిపబ్లిక్ డే కానుకగా ఈరోజు ఉదయం చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్‌ను రివీల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి విజయ్ సెకండ్ లుక్ పోస్టర్‌ను వదిలారు. కొరడా పట్టుకుని ఉన్న విజయ్ లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# భీమవరంలో వెంకటేశ్ సంక్రాంతికి వస్తున్నాం టీం.. ఇంతకీ స్పెషల్ ఏంటో తెలుసా..?

ఇటీవలే విడుదలైన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బాక్సాఫీస్‌ను చేస్తోంది టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ అండ్ టీం. అనిల్ రావిపూడి దర్శకత్వం హించిన ఈ చిత్రంలో ఐశ్వర్యారాజేశ్, మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తూ చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ హౌస్‌ఫుల్ షోలతో స్క్రీనింగ్ అవుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. బ్లాక్ బస్టర్ సంభవంలో భాగంగా వెంకీ టీం ఇవాళ భీమవరంలో సందడి చేయనుంది. రాజమండ్రిలోని శ్యామలా థియేటర్‌ను సందర్శించనుంది. అభిమానులతో కలిసి సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్‌లో పాల్గొననుంది. ఇప్పటికే సంక్రాంతికి వస్తున్నాం అనిల్ రావిపూడి, వెంకటేశ్, శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ హ్యాట్రిక్ కాంబోలో విడుదలై నార్త్ అమెరికా-2.3 మిలియన్ డాలర్లు (రూ. 19 కోట్లకుపైగా) రాబట్టి.. యూఎస్‌ఏలో ఆల్‌టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ సాధించిన సినిమాగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ చిత్రంలో నరేశ్, పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన కాకుండా.



# నాకు ఎప్పుడూ బాయ్‌ఫ్రెండ్ ఉండాలని కోరుకున్నా.. ఇంట్రెస్టింగ్‌గా వెట్రిమారన్ టీం బ్యాడ్‌గర్ల్ టీజర్

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న దర్శకుల్లో టాప్‌లో ఉంటారు బాలీవుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ ఈ ఇద్దరి సమర్పణలో వస్తోన్న తాజా చిత్రం బ్యాడ్‌గర్ల్. అంజలి శివరామన్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

నాకు ఎప్పుడూ బాయ్‌ఫ్రెండ్ ఉండాలని కోరుకున్నానంటూ అంజలి శివరామన్ చెప్పే సంభాషణలతో మొదలైంది టీజర్. స్కూల్ స్టేజీ నుంచే తోటి విద్యార్థులలాగే తనకు ఓ బాయ్‌ఫ్రెండ్ ఉండాలనుకునే అమ్మాయి కథ నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు టీజర్ హింట్ ఇచ్చేస్తుంది. బాయ్‌ఫ్రెండ్ వచ్చిన తర్వాత అమ్మాయి ఎలాంటి వ్యసనాలను బానిసగా మారిపోయిందనేది సినిమాలో చూపించనున్నట్టు టీజర్ చెబుతోంది.

ఏ గ్రాస్ రూట్ ఫిల్మ్ కంపెనీ ప్రొడక్షన్ బ్యానర్‌పై వెట్రిమారన్ తెరకెక్కిస్తున్నారు. అమిత్ త్రివేది సంగీతం అందిస్తున్నాడు. ఆఫ్ ఏజ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి వర్ష భరత్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. ఆసక్తికరంగా ఉన్న టీజర్‌పై మీరూ ఓ లుక్కేయండి.




# దొంగగా మారిన నితిన్.. 'రాబిన్‌హుడ్' మేకింగ్ వీడియో రిలీజ్

టాలీవుడ్ హీరో నితిన్ వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్ భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. ఇప్పటికే మువీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది.




అయితే నేడు రిపబ్లిక్ డే సందర్భంగా మూవీ నుంచి మేకింగ్ వీడియోను విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీలో నితన్ రాబిన్ హుడ్‌గా ఎలా మారాడో చూపించారు మేకర్స్.
ఈ సినిమా విషయానికి వస్తే.. నితిన్ ఇందులో రాబిన్ హుడ్ అనే దొంగ పాత్రలో నటిస్తున్నాడు. భారతీయులందరిని తన సోదరులు, సోదరీమణులుగా భావించి, వారి నుంచి డబ్బు దొంగిలిస్తుంటాడు నితిన్. ఈ క్రమంలోనే అతడికి ఎదురైన సంఘటనలు ఏంటి.. అనేది తెలియాలంటే సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. ఇక భీష్మ సినిమా తర్వాత నితిన్ ఈ కాంబోలో మరో హిట్ కొట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# పది రోజులుగా వెంటిలేటర్‌పై.. ప్రముఖ దర్శకుడు షఫీ మృతి

మలయాళ డైరెక్టర్ షఫీ గుండెపోటుతో కన్నుమూశారు. ఈ నెల 16 షఫీ (56)కి గుండెపోటు . ఆయన్ను కుటుంబసభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. పది రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందుతున్న ఆయన ఆరోగ్యపరిస్థితి విషమించడంతో శనివారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచినట్టు డాక్టర్లు వెల్లడించారు. ఆద్యతే కన్మణి సినిమాతో అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టాడు షఫీ. ఆయన కెరీర్‌లో పృథ్విరాజ్ సుకుమారన్,



మమ్ముట్టి, కుంచకో బోబన్, బిజూమీనన్, విక్రమ్ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు తెరకెక్కించి వన్ ఆఫ్ ది లీడింగ్ డైరెక్టర్లలో ఒకరిగా ఓ వెలుగు వెలిగాడు. ఆయన మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు తీవ్ర్భాంతి వ్యక్తం చేశారు.
షఫీ సోదరుడు రఫీ.. పాపులర్ రచయిత-దర్శకుల ద్వయం రఫీ-మెకార్టిన్‌లో ఒకరు కాగా..
షఫీ అంకుల్ దివంగత చిత్రనిర్మాత సిద్ధిఖీ. ఎర్నాకులంలోని సాయంత్రం 4 గంటలకు షఫీ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# రిపబ్లిక్ డే స్పెషల్.. కీ అప్‌డేట్ షేర్ చేసిన విజయ్ దేవరకొండ టీం



టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో విజయ్ దేవరకొండ నటిస్తోన్న చిత్రం వీడీ 14 టాక్సీవాలా ఫేం రాహుల్ సంకీర్త్యన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. రిపబ్లిక్ డే సందర్భంగా అభిమానుల కోసం ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. ఇక ప్రొడక్షన్ దశలోకి వచ్చేసింది.. అంటూ వీడీ 14 పూజా కార్యక్రమాలతో లాంచ్ అయిన విషయాన్ని తెలియజేస్తూ ఫొటోలు షేర్ చేశారు మేకర్స్. వలసరాజ్య చరిత్రను మొదలుపెట్టేందుకు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మొదటి అడుగు పడింది.. త్వరలోనే షూటింగ్ మొదలు కానుందని తెలియజేశారు మేకర్స్. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇతిహాసాలు రాయలేదు.. అవి హీరోల రక్తంలో ఇమిడిపోయాయి.. అంటూబీటలు వారిన నేలపై గుర్రపు స్వారీ చేస్తున్న ఓ లెజెండ్ విగ్రహాన్ని చూపించగా.. 1854-1878 మధ్యకాలంలో సాగే కథతో సినిమా రాబోతున్నట్టు తెలియజేస్తూ విడుదల చేసిన ప్రీ లుక్ ఒకటి ఇప్పటికే నెట్టింట క్యూరియాసిటీ పెంచేస్తుంది.

Printed Published and owned by Polagoni Rajesh ,Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 50150.0, at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,www.sai suryaadaily.com